శంకర శతకము

BL NO: 482

13443

శ్రీరస్తు.

శంకరశతకము.

——(:)——

ఇది,

కర్నూలు తాలూకా తడకనపల్లె గ్రామంలో

శ్రీ రామబ్రహ్మ మఠాధిపతులయిన

రామకవీంద్రులచే

రచియింపబడి,

వారి ప్రధాన శిష్యులగు,

శ్రీ వీరదాసుగారిచే

పరిశోధింపబడి, ప్రచురింపంబడియె.

కర్నూలు.

చంద్రమౌళీశ్వర ముద్రాక్షరశాలయందు

యస్. వి. రాఘవయ్యగారిచే

ముద్రింపబడియె.

1911.

(వెల $1\frac{1}{2}$ అణా.)

శ్రీరస్తు.

శంకరశతకము.

—(:)—

ఇది,

కర్నూలు తాలూకా తడకనపల్లె గ్రామంలో

శ్రీ రామబ్రహ్మ మఠాధిపతులయిన

రామకవీంద్రునిచే

రచియింపబడి,

వారి ప్రధాన శిష్యులగు,

శ్రీ వీరదాసుగారిచే

పరిశోధింపబడి, ప్రచురింపంబడియె.

కర్నూలు.

చంద్రమౌళీశ్వర ముద్రాక్షరశాలయందు

యస్. వి. రాఘవయ్యగారిచే

ముద్రింపబడియె.

1911.

(వెల $1\frac{1}{2}$ అణా.)

శంకరశతకము

శ్రీగురుభ్యోంనమః

శ్రీశివయోగి హృత్కమల చిత్ప్రభదార్కకపద్ధివిష్ణు వా।
గీశ ము హీశ్వరేశ్వర భజింతు సదాశివ వాముదేవ భూ॥
తేశ సురేశ పంచముఖ నిందువిభాకర వంహ్నినేత్ర స।
త్ప్రేశ గణేశ రాజిత గిరీశ కృపామతి బ్రోవు శంకరా॥
॥1॥

వ్యాకుశ వీతిహోత్ర పవమాన మనంతక భూతసంచయా।
నీక మజాండలోకభవనీరజగర్భుదు కాలచక్రముల్॥
ప్రాకట వేదశాస్త్ర సుపురాణకథార్థ ములంని గాని నా।
కాకరమైన లింగ మఖిలాత్ముడ నీవనికొల్తు శంకరా॥
॥2॥

ఆకసము వాయు వగ్ని భువనం భువిజంగమ స్థావరంబులున్ ।
నాకులు పంనగుల్ పదియునాలుగులోకములందు లోకులున్ ॥
లేకను దిక్కులైన తుదలింగ ముఖండపదార్థవస్తువా ।
నీకు నమస్కరింతు ననుసెయ్యముగైకొనుమయ్య శంకరా ॥
॥ 3 ॥

రాజిత విశ్వకర్మకులరత్నము శేవయపుత్రకుండ పుం ।
వోజుగువంశపావనుడ నూర్జితసద్గురుపాదభక్తుడన్ ॥
భాజితసుప్రసాదతనుభాసిత రామకవీంద్రుడన్ బుధా ।
ప్రాణినుతింపకబ్బము శివార్చనగా రచియింతు శంకరా ॥
॥ ౪ ॥

శంకరనామకీర్తనము సల్పని మానవజన్మమేల వా ।
మాంకభవానిగుల్క శివార్చన సేయని చేతులేల ని ॥
శ్శంకవిభూతిసద్గురుప్రసాదము గ్రోలని జిహ్వయేల పా ।
మాంకుని కెల్లసత్క్రియ సమర్పణ లేసభితు కేల శంకరా ॥
॥ ౫ ॥

నిన్నుభజింతు నన్నుకరుణించు కపర్ది మృగాంకశేఖరా ।
మున్ను ప్రధానసత్కవుల ముఖ్యవిచార త్రివర్గపారముల్ ॥
గ్రన్నన శబ్దసంగతులు ప్రాసయతుల్ గణలక్ష్యలక్ష్యముల్ ।
నన్నియు నేరలేను నిను నార్తిభజించుట దక్క శంకరా ॥
॥ ౬ ॥

చేసితి ఘోరకృత్యములు శేవరు బుద్ధివిహీనకారినై ।
గాసిలి జెందితిన్ తనువు కారణమానని గర్వమోహినై ।
వాశలచేతనో క్షుధతృషాదియు నంతములేని భ్రాంతులన్ ।
శేశముగాదు నావశము శిక్షయొసంగక నేలు శంకరా ॥
॥ ౭ ॥

చేకొను మా నమస్కరము చేసెద శాంభవిచిత్తచోర భే।
నైకవెలుంగు నిర్గుణసుశీల ప్రకాశిత నామరూప మా॥
ర్నాకృతిదివ్యశోభన సనాతన మద్వయచేతనాత్మ కా।
జ్ఞాకృతి భక్తహృత్కమల కర్ణికమధ్యనివాస శంకరా॥
॥౮॥

తల్లియుదండ్రి బంధుజనదారసుతాత్మహితానుజుల్ గృహం।
బిల్ల పశూత్తమాశ్వక మదేభరథావళి నాదటంచు తా॥
ఉల్లమురంజిలన్ భ్రమసియుండుటె దండధరుండు ప్రాణముల్।
వెళ్లగదియక్ కాటికిని వేగముపట్టుకుటండ్రు శంకరా॥
॥౯॥

నిద్రలాగంనవారణము నీతి జగంబుల వైభవావళుల్।
భద్రమటంచు నంముటలు పామరభావము చెప్పనేల హే॥
మాద్రిసమానమై ఫలములందిన వాల్మలివృక్షసాదృశ్య మీ।
ఛిద్రములైన దేహము విచిత్రముగన్ ధరగూలు శంకరా॥
॥౧౦॥

జ్ఞానవిహీనకర్మముల గర్వప్రవాద్యుల విగ్రవీగుచే।
హాని తరింపగద్ద కరకంఠుడు మానవరూపధారుడై॥
దీనుల బ్రోవగా దలచి దీవనలిచ్చుచు ధాత్రి కొచ్చితా।
నేనని నీవుగా దెలిపి నెత్తిన హస్తము జేర్పకుంననే।
గానగరాదు నాపశిడి గర్భనకైనను గాదు శంకరా॥
॥౧౧॥

పుంశిసకాలమందు పరమాపరతన్ గనలేక నామహా।
పుండని జీవుడాత్రిగుణపూరిత భావము నొందమాఫులన్॥
దండిజలంబులంచు విమలత్తము జెందియు రిక్తబ్రోవహో।
మండెరి సర్వసిద్ధిఫలలోన శివార్చనలేక శంకరా॥
॥౧౨॥

పుట్టిననాటనుండియుదరపోషణకై నరుడొట్టిజాలిచే।
కట్టడిజెందుచేకడుపు కప్పకుగల్గద రాతిగుంటిలో॥
నెట్టననిల్చియుంన కృపనీతిపరాత్పరు బ్రోవడే సదా।
వట్టిదురాస దుఃఖభవవారిధి ద్రెళ్లగనేమి శంకరా॥
॥౧౩॥

చిత్రము శుక్లశోణితముచీమునరాలును తోళ్లగోళ్లచే।
పాత్రములైన తిత్తిక సుబాములకష్టపు కొంపనాత్మగా॥
శాత్రవులార్గురుంబలశి సాహసకృత్యములందు నిత్యముఁ।
మిత్రముగా దలంప ఘనమేధపశుత్వము బొందె శంకరా॥
॥౧౪॥

నీరధిగల్గు భంగములనేకములట్లను జన్మకోటులఁ।
వారకపుట్టి దూలుచు సదంచన లీలమెలంగలేకనీ॥
చారుపదాబ్జసంస్మరణ సల్పెద దేవ తరింపజేయుమా।
పారవిహీనమైన బహుజన్మపరంపరలెల్ల శంకరా॥
॥౧౫॥

విన్నపమాచరింతు పదివేయువిధంబుల నిన్నుగానకఁ।
శన్నభ్రమంబులై ములుకశాయలు గోను శుకంబురీతిగా॥
మన్నది దేహమోహవివశోంసతి భ్రాంతిననూతమేమి నా।
పన్నశరణ్య నిన్దలచి భక్తియొనర్చిన ముక్తి శంకరా॥
॥౧౬॥

విపులజాతుడైన పరమేశ్వరసంనిధిగల్గి మాయలఁ।
మూకి గురోపదిష్ట విధినూల్కొని యోగసమాధిగూడి ని॥
ర్వ్యాకులచిత్తుడై విషయవాంఛలమీరి నిజాత్మదృష్టిచే।
శ్రీకర క్షుద్రకార్యముల జిమ్మినవాడె గురుండు శంకరా॥
॥౧౭॥

లోకముసంహరించి పరలోకసుఖామృతపానతృప్తుడై।
పోకలుమాని నాత్మపరిపూర్ణసమాధిని నోలలాడు సు॥
శ్లోకుడు పుణ్యవర్తనవిశుద్ధమహాత్ములుగారె మీకృపా।
లోకన మెనంగాని నుపలోహముపై పరుసంబు శంక[redacted]
॥౧౮॥

శ్రీగురుదేవబ్రహ్మమని జిహ్వనివాసముజేసి ప్రాణముల్।
వేగముగూర్చి నొక్కుటవివేకముగా పఠియించువా[redacted]
యోగము భోగముల్ పరమయుక్తి సభక్తియుము[redacted]దు
స్సాగరమీదగా పడవ సజ్జనసేవయు ధాత్రి శంకరా॥
॥౧౯॥

సద్గురువాక్యయుక్తి పరసాధన దెల్పిన నమ్మిసట్టి యా।
సద్గుణవంతులందు భవసంహరసేవ వశించివారలా॥
చిద్గగనంబుజేర్చగను శీలము నోగతిధన్యు డౌను మా।
సద్గతి వానియందు సుమసౌరభరీతి గనుండు శంకరా॥
॥౨౦॥

హంగురుదేవయంచు చతురాక్షరిమంత్రము ప్రాణధారణా।
భాగ్యరక్షకుండొసగ పారణసేయక జీవనాపహం॥
బాగత పాపహేతువని బ్రహ్మమునీంద్రులు గొల్చిరంచు నే।
బాగుగ హృత్పదాబ్జమున భక్తిభజింతు మహేశ శంకరా
॥౨౧॥

సల్లనిమబ్బులోపల సనాతనకాంతి ధగద్ధగాయమై।
సుల్లశిలంగ వేదములు నొక్కుటబ్రూయచునుండువాక్యముల్
నుల్లముగానలేక శివయోగరసామృత పానమబ్బునా।
సల్లలితంబుగన్ చదివి శాస్త్రములెంనిననేమి శంకరా॥
॥౨౨॥

తానటతంనుదాగనిస ధన్యుల సత్కృపముక్తి గానకన్।
మానవులందుకొందరయను మంత్రులయాత్మవిరక్తి యోగముల్॥
[redacted]యంత్రతంత్ర నదుమంత్రములందున ముక్తి పొంద స
[redacted]గాని చీకటెడగాదు పిరంగులుగాల్ప శంకరా॥
॥౨౩॥

[redacted]లేమిని త్తసని నీశ్వరుడీతదటంచు దీనుడై।
[redacted]నంబు తనువర్ధము ప్రాణము మాన శక్తియున్॥
[redacted] నర్థినని నీతియొకర్చియుకొల్చియుంధగా।
శిష్యజనానుబద్ధు గురుశిష్యుని సత్కృపబ్రోచు శంకరా॥
॥౨౪॥

ఆరశి పంచవింశతులనత్తరిదెల్పుచు వానిసంనిటీ।
తీరున గాంచుతెల్లమిగ తెల్పియునీవని సత్యవాక్య సం॥
చారుడుప్రత్యగాత్ముడవు సంమ్మతిబిందుపు నేను గర్వ సం।
సారము సాక్షిగాదలప సత్యము నీవనె నేను శంకరా॥
॥౨౫॥

నిర్భయులైనశంభుని వినిర్మలసంస్తుతి సేయజాలకన్।
దుర్బలమాయవేదములు తుత్తుమురాయను శాస్త్రజాలముల్।
అర్భకులైన మాతరమె నాతనిసంస్తుతి జేయబూనగా।
కబ్బురమందు తా వికటికారణసత్కృపగాక శంకరా॥
॥౨౬॥

నాలుగువర్ణముల్ క్షరముసంతక మక్షరజీవరూపమై।
కాలనిజానుకూలమున కారణకార్య మనాదిహేతువై॥
మేలములందుటావల నిమిత్త విలాసవిశుద్ధసత్యమై।
లాలితమందుటా పరమలక్షణలక్ష్య సరిత్య శంకరా॥
॥౨౭॥

ఖండితనిష్క్రియాకృతి యు మాపతియాకృతి నాద[redacted]
పుండుభయాత్మసంధి పరమాత్మముసౌఖ్యతభావముంద[redacted]
ముండును శర్వరాగ్నిశిఖి ముట్టిన ధర్మము నాయనప్పుడా।
ఖండస్వభావమై వెలయు కారణకా[redacted] శంకరా॥
॥౨౮॥

ఏపగజూచినన్ జగము లీఘుమయం[redacted]గానకన్।
జీవునినెండ వాన హిమ శీతలముందుల క్రేల్చిగట్టెగా॥
ప్రేవులుమార్చి మాయ ఘనపీచముణంచదటంచు కొందరున్।
వావిరి మాయచే శిరమువాశినవెంట్రుకలైరి శంకరా॥
॥౨౯॥

చాలుగనక్షరద్వయము చక్కగగూర్చి సుషుమ్ననాడిలో।
బాలనుగూడియుండ శివభావము కీలునకెక్క యుక్తిచే॥
మేలుగ్రహించి నక్షరము మేరుశిఖాగ్రముకెక్కనేనటంచు సం।
శీలమునొందు సజ్జనులజేరువ మాయదొలంగె శంకరా॥
॥౩౦॥

కోటికిగూర్చినన్ ధనముకొల్లయుబుచ్చిన ధర్మశీలులై।
సూటిగకూటలాశీనను సొంపగు వేషములెంనివేశినన్॥
పాటలునాటలున్ దయపుపాల్పడనేర్చిన నిద్రహారముల్।
మీటినవస్త్రముత్ విడినమేదినిబోవదు మాయ శంకరా॥
॥౩౧॥

ధారుణిమన్మతాచరణ తార్కికవాదములెంనగా మహా।
చీరములందుచే మధురబిందు విరోధము శైవమొక్కడే॥
కారము మానదెంనటికి కష్మముదూలము ముక్తిజేరదున్।
క్షీరములందునామృతము శించినరీతిగ నీవుశంకరా॥
॥౩౨॥

ఒకలెంనిగల మీఁదుహిమానిలో దోమ సత్రము।
వారిక నేకమైనగతి బ్రంహ్మము విశ్వము నిండియుండగా।
నేరక భేద వాదముల నిచ్చలునిచ్చలు జన్మవార్ధిలో।
తారశిలంగ గు[redacted]రి జీవులు ధాత్రి శంకరా॥
॥ 33 ॥

వేగము గాంచి ని[redacted]మువిధిపథంబున నిస్తరంగమై।
సాగరమట్లు మేరుగిరిచందము స్వప్నము లేని నిద్రగా॥
భోగశివైశ్యమంది మనుభూత తమోఘ్న దినేశుఁబోయనన్।
యోగివరుండు బ్రాంహ్మణుడు సర్వజగద్గురుడౌను శంకరా॥
॥ 3౪ ॥

పాపము పుంణ్యమేమ నొకబాహుబలాఢ్యుడు ఘోరవిల్లునన్।
యూపరిబోశి తీవ్రవలతి దూలగ స్రేయగ కూలె జీవముల్।
పాపమునొందెనో నఘము శస్త్రము నొందెనొ వేయువానిదో।
మేపరి గానడే పశువు మెయ్యని బందెలు లేవు శంకరా॥
॥ 3౫ ॥

సర్వము మిథ్యగా దెలశి సంతత మాయ మనస్కభావమున్।
నిర్విషయంబునం గనిన నిర్మమతాంకృతి జీవముక్తుడా।
యుర్వి సమస్తమెల్లెడల నుండెడివాడగు తత్వముప్పడా।
గర్వమదాంధ మోహములు గాల్చెడి దృశ్యమణంగు శంకరా॥
॥ 3౬ ॥

నిర్విషయంబునన్ జగమునింగి సమస్తములంటియుంటకన్।
పూర్వము నిప్పుడప్పుడను పుచ్ఛసమగ్రము దృశ్యమధ్యముల్।
సర్వము లేకసాక్షినను సత్యచిదాత్మనటంనవానికిన్।
గర్వమదాంధ మోహములు గాల్చెడి దృశ్యమణంగు శంకరా॥
॥ 3౭ ॥

హాస్యముశిక్షాంగ్రపాలి శివయోగిసుసారముతాళి మిన్నుగాదు।
షగ్గాను తనూష్ణహేళి ననుకంపయుతార్ణవ నైజకేళి వా।
పాణి మితసద్గుణాళి సుభటాళి పటీమరాళభాక్కృతో।
న్గ్రాముడ కాళికాహృదయ తామరసాళి చిదాత్మ శంకరా॥
॥౩౮॥

నెక్కడబుట్టుసర్వమును నెక్కడచారణనెందణంగుటల్।
చక్కగ నీవెఱుంగుదువు సాధనలేమియులేక యుండినన్।
దక్కగ నన్యులెవ్వరికి తాళదు శక్తియసాధ్యమారయన్।
గ్రక్కున వేదశాస్త్రములగాంచిన కర్మములంవి శంకరా॥
॥౩౯॥

చేయగవచ్చుదానములు సేయసేరికిచెప్పనో।
వ్రాయగవచ్చు పదములు రాత్రిపగళ్లను వర్లవచ్చునో।
సేయగవచ్చు జపములు సేయగనేరికిచెప్పవచ్చునో।
కాయమురోశినన్ జగముగల్గుట గానదు ధాత్రి శంకరా॥
॥౪౦॥

మేలుగ తనుదా దెలశి మిథ్యవిధార్చనకర్మకర్తగా।
జాలదు శైవయోగి సుమసౌరభమందెపి షట్పదంబుదా।
నేలభ్రమించునో మడన నీచరసంబుల నగ్గలంబునన్।
కాలముజారదోలువని కర్మవిధార్చనలంవి శంకరా॥
॥౪౧॥

జీవగుణంబులన్వదలి చిన్మయదేహముగాంచి పూర్ణుడై।
కేవలభంగశూన్యముగు క్షీరసముద్రముబోలి నాదిమ।
ధ్యావసనాశనంబులను యవ్యయమార్గమునన్ జరించు స।
ద్భావసరాజయోగి సుఖభాగ్యుడు నీవనిశొల్తు శంకరా॥
॥౪౨॥

శీలత ప్రాకృతిస్ఫురణ జెందిన తద్విషయంబులంటునే।
మేలిమి రాజయోగదధిమేదిని ద్రచ్చగ వెంనబుట్టునో।
చాలగ దెచ్చి వెంన ఘనసారము తావిగ గాచ గాఘృతం।
వేలిఘవల్లులో గలయుటెక్కడ భక్తుడు నీవె శంకరా॥
॥౪౩॥

ధారణి మూడవస్తలను దాటి సుఖాంబుధి పూర్ణచంద్రమా।
కారము గాంచి తుర్యమునకంతుని నిద్రవహించి సర్వసం।
సారము సాక్షిగాబరగు సత్యధనుండు పిశాచి వున్మదా।
కారత బాలవర్తన మకాంక్షదలిర్చుచునుండు శంకరా॥
॥౪౪॥

తారకసాంఖ్యయోగముల తత్వవిచారణ జేసి సద్గురున్।
కారణమూర్తిగా దెలిసి గౌరవమంది సమస్తవాసనో।
త్తారణశుద్ధదాసన పథంబగు నాయమనస్కయోగమున్।
జేరుట మోక్షమండ్రు మునిశేఖరులెల్ల తరించి శంకరా॥
॥౪౫॥

వారుతరంబు తత్వమసి సాంఖ్యము త్వంపదమండ్రు కోవిదుల్।
తారకమండ్రు తత్పద ముదాత్తమనస్కము నాసిమార్గమున్।
వారక త్వంపదంబగు నవారితలింగము తత్పదాంగమున్।
ధారణిసంగమం బసిపదంబు సువాక్యమటండ్రు శంకరా॥
॥౪౬॥

ఎక్కడనక్కడన్ గనిన నేపగ భూమి చరింపుచుండినన్।
చక్కగ దోచగావలయు సత్యచిదాత్మ విశుద్ధలింగమున్।
మక్కువదివ్యభావమగు మానసశుద్ధియు యోగసిద్ధియున్।
నిక్కము నాతదైవలయు నిత్యవినోదము లీల శంకరా।
॥౪౭॥

ఎవ్వనియందు నిర్భయులు నెల్లపుడుల్లములోన చక్కఁగా।
నిర్వటిలంగఁదోఁచు గురునిల్కఁదగూడిన తత్వరూపుఁడా।
ఎవ్వఁడు దానునైకొనఁడు సృష్టిలయంబుల జన్మకర్మముల్।
గవ్వకుగానివంచునది గల్గిన మెల్గును తొల్గి శంకరా॥
||౮౮||

జాగ్రతస్వప్నసుప్తి యన సంసృతి దుఃఖ జడాత్మకంబు ను।
త్యుగ్రమహంబు రెంటపరితోషము బెంది నణంగు నొక్కటన్
నిగ్రహమందదృశ్యమని నిక్కముగాసరు కొందరయ్యలున్।
అగ్రశిఖాగ్రమానెరుకలంనిటి గన్గొనుచుండు శంకరా॥
||౮౯||

తొల్గును మానసోద్భవము తోయజమిత్రు ఘటోదకంబులో।
వెల్గిననేమి యా పవనవేదసపల్ల జలంబు గాశిలన్।
గల్గును తద్వికారము ప్రకాశితమా ప్రతిబింబమంటునే।
సల్గురితోటగా బుధుడు నాట్యము సల్పిననేమి శంకరా॥
||౯౦||

భవ్యము నీస్వరూపము సబాహ్యము నంతర సర్వసాక్షి సా।
దివ్యము రాజయోగముని తీవ్రదవానల తాపహార సం।
సేవ్యము నట్టియాత్మికిక చిత్తవికారము బంధమోక్షముల్।
సవ్యముగాదు నాశశవిషాణము నాకసముట్లు శంకరా॥
||౯౧||

లింగముఖంబునన్ పరములింగపదార్థము లింగహస్త మా।
లింగిన జేశి కారణసులీల లింగసమర్పణంబుగా।
లింగియొనర్చి సర్వమును లింగమయంబని లింగమంగమున్।
సంగమయోగమే పరమసాధుల భోగము ధాత్రి శంకరా॥
||౯౨||

గడ్డముపెంచి బూచివలె గంజయిదాగి వికార భాషణల్।
బొడ్డగబల్కుచుండి పులితోలు జటావళి భూతిహారముల్।
నెడ్డెలుదాల్పగా పరము నేకము సత్యముగానకుండెనన్।
జడ్డుతనంబుబోనె మనసా శిలవీడుస నిట్లు శంకరా॥
॥౧౩॥

బూడిదెబూని దండమును బూని కమండలపూసపేయు ల।
ల్లాడగ కావికోకలు కులాశ్రమధర్మము వేషభాషలన్।
వాడల వాడలన్ దిరుగువారికి మోక్షము జేరగల్గునా।
బోడిశిరంబుతో క్షుధకు బాటక యుండుటగాక శంకరా॥
॥౧౪॥

తామస రాజస సత్వముల దారుశిలాస్త్రమ లోహమృత్తికల్।
పామరముంది హింసలను బాయకజేసెడి దైవపూజలన్।
నేమియొసంగు దుష్టజనమిట్లు మహీజముపాదునీరిడన్।
కోమలముండుగాక కొనకొమ్మల నీరిడనేల శంకరా॥
॥౧౫॥

ఎంతవివేకినైన బలుహింసలబెట్టును పూర్వకర్మముల్।
చింతలకాలయంబు బలుశీఘ్రము జరామృత జాడ్యవహ్నులో।
నంతములేక ప్రేల్చు మనసా శిలజెందగ మోసమా శివా।
కంతలకొట్టమీచెనటి కాయ మసంహ్యము తిత్తి శంకరా॥
॥౧౬॥

కామములెల్లనస్థిరము కర్మములెల్లను స్వప్నలబ్ధముల్।
భూమిని మానవాకృతిని బుట్టుట దుర్లభమందు సద్గురూ।
క్తామృతపానమందుట మహాద్భుతవార్త వివేకధర్మముల్।
బూమెలుగావు నాత్మపరిపూర్ణ వివేకుడు నీవు శంకరా॥
॥౧౭॥

నీచుడునైనవిద్యలగ్రహించిన భుక్తికి కాము రాగుడై।
యాచకమెత్తు గర్వమదమాకృతి బూనగ ముక్తికాంతవాఁ।
జూచిన మోక్షమేద మనసుఁ జయమొందక లేదుపొందుమఁ।
వేచిన నింద్రియార్థ పరివేదన జెందుదుమంచు శంకరా॥

॥౫౮॥

మూఢున కెవ్విధంబున ప్రమోసపుబుద్ధి జనించు ముందుగా।
గాఢతమంబుచే హృదయకల్మష బీజమునంకురింపగా।
గూఢము గర్భగోళమున గూడినటుంవలె కంటకాళితో।
రూఢిగ తుంబుబీజము నిరూపణగా ధరలోన శంకరా॥

॥౫౯॥

స్త్రీలనుజూచి నత్తరిని చిత్తమునిల్పక జారవీడినఁ।
కాలునిదూతలా నరునికంటికి మోహముగట్టి గట్టిగా।
కేలలయింపుచుఁ శలభ కీటక మాయనిపట్టి ప్రజ్వల।
జ్వాలల కున్ముఖావహము వానిని శేయ తపించు శంకరా॥

॥౬౦॥

స్వస్తముగాగుదించి మది చందనగంధులటంచు నెంచకఁ।
వస్తువిచారుడౌక్రూరుని వంటునగూడితె స్త్రీలజూచినఁ।
నస్తిమసార మజ్జ రుధిరాకృతి నేహ్యము చర్మసంకులం।
జేస్తిరమది లేదనగ జెరడగెన్మరుడీల్గి శంకరా॥

॥౬౧॥

ధారణమూర్ధ్రిమూర్ణచలితంబు లెరల్ నివిపంచభూత సం।
స్ఫారము రక్తపాండురము శ్యామలధూమ్రము పీతవర్ణముల్।
ధారుణి నీరమగ్ని మరుదంబరముఖ్యులు బ్రంహవిష్ణువుం।
ధారయ రుద్రుడీశ్వరసదాశివులైదుగురుండ్రు శంకరా॥

॥౬౨॥

నీకనువేగమున్ దెరువ నెల్లజగంబులు వెల్గుచుండు నో।
నీకనుమూసినన్ జగము నిర్జనమై విలయంబు నొందు సు।
శ్రీకరనీదు నేత్రము విశిష్టజనంబుల భాగ్యసంపదా।
నీకము సద్గురూక్తముగ నిత్యసుఖంబొసగూర్చు శంకరా॥
॥౬౩॥

శంకరగౌరిమానస వశంకర మన్మథగర్వ రాశి నా।
శంకరభస్మలేపన భుజంగవిభూషణ శూలపాణి సా।
మాంక త్రినేత్రభర్గ త్రిపురాంతకధీశ్వర నందివాహనా।
పంకజసంభవాదిసురవందిత పాదసరోజ శంకరా॥
॥౬౪॥

ఈశ్వర శంభుమూర్తి జగదీశ్వర నిర్మలయాప్రమేయ స।
ర్వేశ్వర నందికేశ్వర గమేశ్వర వీగముహేశ్వరధనా।
రీశ్వర చంద్రశేఖర దిగీశ్వర కీర్తివిశాలలోకలో।
కేశ్వర సంనుతాంఘ్రిసరసీరుహయుగ్మ కృశానునేత యో।
శాశ్వతసామజాసురప్రసంహార భర్గదయాబ్ధి శంకరా॥
॥౬౫॥

తిట్టిన కొట్టినన్ పరులు దీవెనలిచ్చిన మ్రొక్కి వేడినన్।
గట్టులకెత్తినన్ సుజనుగాదని తను నిరాకరించినన్।
కట్టిడినాశవాదన వికారపు కాముకుడంన నెగ్గుగ।
స్పష్టుడు తగ్గనా నుభయబాధల జెందదు యోగి శంకరా॥
॥౬౬॥

మండలమందు భాస్కరుడ మందగతిన్వెలుగొంది దీప్తులు।
ద్దండత విశ్వమున్ గలయ గార్కొనులీల నజాండభాండముల్।
నిండియు లోపలంవెలిని నిత్యవినోదము సల్పుచుండు నా।
ఖండిత నిర్వికార పరికల్పిత దూరవిచార శంకరా॥
॥౬౭॥

మేదిని పంచభూతమయమైన పురంబులు జేసినందు సం।
వేదితపూరుషత్వమున వెల్గి పదారిట జీవభావ ము।
ర్వ్యాదను షోడశాత్ముడన నాత్మవినోదముసల్పి పూర్ణుడై।
నాదికనాదివైన జగదాత్మవు నీవనికొల్తు శంకరా॥

॥౧౮॥

ప్రాయముపాయముంచు సదుపాయమునన్ హృదయాబ్జకర్ణికం
ఛాయని నిర్గుణాత్మయని భక్తిభజించద విశ్వజాలముల్।
మాయలటంచు సజ్జన సమాహిత దాస్యముచేనెరింగిని।
ర్మాయుగనుండు నీ నిరుపమాద్భుతకీర్తి దలంతు శంకరా॥

॥౧౯॥

సంమితినామనంమున ధనంమును సంజననమ్ము నామరూ।
పమ్ములజాతిభేదము నెపంమును సర్వగుణాభిమాన జా।
తంమును కార్యకారణ కృతంముగాని పరంము నింములన్।
సాంమని మానసాబ్జమున సొంపుదలిర్పగగోరి శంకరా॥

॥౨౦॥

పంనగభూషణా త్రిపురభంజనభక్తశరణ్యదేవ నా।
పంనతరక్షకా నిఖిలపావనయోగా జగదీశ కీర్తిసం।
పంన మహానుభావ భవబంధవిమోచన ఫాలలోచనా।
సంనుతతాపసప్రవర సద్గురువర్య కృపాబ్ధి శంకరా॥

॥౨౧॥

భూమి ధనంబు ధాన్యము విభూషణభాగ్యము గోరలేదు సా।
దామునిబోలు జీవనము తథ్యముగా మదినంటలేదు నీ।
నామజపంబు మాకు భవనాశకరంబును జీవనంబు నా।
క్షేమము సత్పథంబు భవకింకర దాస్యము గోరి శంకరా॥

॥౨౨॥

కారణకార్యమై గురుముఖంబున గల్గినవిద్యలంనియుఁ।
భూరిత మోక్షతంబాలియబుచ్చవు గర్వము హెచ్చజేయు న
ధీరత బ్రంహ్మవిద్య కడతేర్చుఁ భవాంబుధి యానపాత్రమై
చారచిదాత్మసత్వధవిచారము గల్గిగనోపి శంకరా॥

॥౨౩॥

వేమరు కర్మయోగమున వేసరియుఁ గడతేరలేక ని।
ష్కాముడు నిరంజనాత్మ పరికల్పిత చిద్ఘనలీలవిగ్రహః।
ప్రేమమొకింతగోరి భవభీతశరంణ్యము సంతుతించునే।
భామలకోర్వజాల నిను బాయనిసద్గతి జేర్చు శంకరా॥

॥౨౪॥

ఘ్రాతసమానవాయువన నారతముఁ శ్రవణేంద్రియంబుచే।
ఖ్యాతిసమస్త శబ్దములగాంచి విమర్శన జేశి వానిసం।
ప్రీతినెరింగి వాక్కునవిభేదముగా వ్యవహారపద్ధతిఁ।
నాతత బల్కు బల్కగను నంబరతత్వములైదు శంకరా॥

॥౨౫॥

మాన సమిద్ధవ్యానము సమస్తశరీరమునఁ త్వగింద్రియా।
నూనమృదుత్వశీతకఠినోష్ణత స్పర్శలగాంచి పాణిచే।
దానక్రియాక్రియవిధానత వర్తిలు వాయుతత్వమీ।
యేనుగణింపదేవ పరమేశ్వర యో పరతత్వ శంకరా॥

॥౨౬॥

బుద్ధియుదానవాయువ సముంనతమై నయనేంద్రియంబులఁ।
నిద్ధర హ్రస్వదీర్ఘఘనములు నేర్పడ మధ్యవర్ణరూపులా
పద్ధతిగాంచి పాదములబారెడి పంచకముగ్నితత్వముఁ।
బదులుగాననేర్తుర కృపాబ్ధివివేకముత్రోవ శంకరా॥

॥౨౭॥

శిస్త్రముపానవాయువ వశీకృతమై రసనేంద్రియంబుచే।
మాధ్వీనతీప్ర తిక్త లవణామ్ల కషాయ కటుత్వ షడ్విధా।
యాస్త్రరసంబుగ్రోలి సురతాన్వితభావము గుంహ్యజేయగా।
వెస్త్రలునష్ప పంచక నవీనత తత్వములండ్రు శంకరా॥ ॥౨౮॥

హంకృత దేహమోహ సముదంచితమైనవి ప్రాణవాయువా।
లంకృత నాసికేంద్రియబిలంబున కంపు సుగంధగంధముల్।
గొంకక గ్రోలిపాయువునగాడి విసర్జనసేయుచుండు నీ।
సంకుచితార్య్యపంచకము తన్మకృతి తత్వములండ్రు శంకరా॥ ॥౨౯॥

ప్రాకటసద్విచార గురుపాదసరోరుహచింతనామృత।
స్వీకరబ్రంహ్మనిష్టికులు వేగభజించెడి తత్వబోధసం।
శీకరసూత్రముల్ దెలియజెందు వివేకము సర్వదోష ని।
రాస్వ్యకులతల్ వహించి గురువంశవివర్ధనుడౌను శంకరా॥ ॥౩౦॥

వీనులు త్వక్కునేత్రములు వెండియు జింహ్వయు నాసికాంగమ।
యేనుగణింప జ్ఞానకరణేంద్రియపంచక మార్య్యలెంనగా।
ధ్వానము స్పర్శ రూప రస వాసనల్ విషయంబులైదు సం।
ధానములై జరించు సతతంబు భవాంబుధిలోన శంకరా। ॥౩౧॥

శ్రద్ధయు భక్తిలేకను పురాకృతసంచిత దుష్టవాసనల్।
బుద్ధిబెనంగి హంకృతిని బొంది స్వయంకృతకర్మబద్ధులై।
నిద్దరబుట్టి సచ్చియును నింటికి నేగెడి క్రోధచిత్తులన్।
సిద్ధముజూడనోపనను శీఘ్రముగా గృపజూడు శంకరా॥ ॥౩౨॥

సిద్ధము ఓంనమశ్శివయ చిన్మయమూర్తి త్రికూటమండలిన్।
సిద్ధసురాసురస్తవన సేవితమై రవికోటితేజమై।
బుద్ధిపరాపరాత్మకము బోధితుడై కడతేర్చగా స్వతః।
సిద్ధముగా వెలుంగునని చింతనచేసి భజింతు శంకరా॥
॥౯౩॥

ధారుణి తేరు సూర్యహిమధాములు చక్రము లశ్వముల్ శ్రుతుల్।
శారదపగ్గముల్ జలజసంభవసారధి మేరుచాపమున్।
నారి ఫణీంద్రుడున్ శరమనంతుడు వారిధి తూణమొప్ప నా।
ధారత దాల్చి నా త్రిపురదైత్యుల గూల్చితివార శంకరా॥
॥౯౪॥

జ్ఞానము నీశ్వరస్తవము స్నానము వెన్నుపు మానముద్రయున్।
నేనును నీవనన్ జగము నీవును నీవని నిర్వికారమున్।
మానభిమానమున్ దనువు మానము ద్రుంచిన నిండియుండు నం।
ధ్యానము పో సమాధిపరతత్త్వము నీవని కొల్తు శంకరా॥
॥౯౫॥

చిన్మయనేత్రపద్మమున చంద్ర దివాకర వహ్నిమండలిన్।
తన్మయసూక్ష్మరంధ్రమున ధాతుజగంబుల కెల్ల వెల్గునై।
విస్త్రది నీలతోయద సవిద్యుతి తేజము నాదరూపమున్।
సంస్మృతనోన్మనీయమని సంతతమున్ దలపోతు శంకరా॥
॥౯౬॥

కాముని సంహరించి పురకర్బురులన్ వధియించి దక్షువా।
స్తామసగర్వరాశి విజితాధ్వరతన్ విదళించి బ్రహ్మహా।
త్రాములనాదరించి హిమధాముని మౌళిధరించి కీర్తిస।
త్త్వాకులబుద్ధివై నెగడు దైవము నీవని కొల్తు శంకరా॥
॥౯౭॥

కర మహోరగాభరణ దేవమునీశ్వరసేవితాంఘ్రి వం|
శేషమహానామరూప గుణక్రీడలు సల్పెడి గారుడాహులిం|
పారగ నాతిపాదగను శాక్తిక మొక్కడె పొట్టబాకెడిన్|
నీరని తత్త్వతంబు తుద నెవ్వరి జెందు మహేశ శంకరా||
||౭౮||

గారుడహీంద్రుబట్టి కుతుకంబు కరోద్ధతి మేలుకొల్ప సా|
పారగ నాడె గాని తుదపాముననంటునె నాటికర్మముల్|
గారడికంటునే పరమకారుణికోత్తమ చెప్పనేల సం|
సారపయోధితారణవిచారణ నీపదభక్తి శంకరా||
||౭౯||

చారుగిరీంద్రజాహృదయ సారసభృంగవిభంగ సంగజా|
హారభుజంగ దుఃఖపరిహార కరధృతసత్కురంగ గం|
భీరనిషంగ గంగవృషభేంద్రతురంగ విధూతమాంగ సం|
సారబుధాంతరంగనవికారశుభాంగ మహేశ శంకరా||
||౮౦||

స్థావరజంగమాకృతుల తాండవమాడెడి శంభుమూర్తి సం|
భావసంస్మరార్చన ప్రబంధములన్ భజియించువారె పా|
వావిరిసప్రమత్త కరవాలున మృత్యు శిరంబుద్రుంచి భ|
క్తావన స్వానుభూతి మహిమాత్మ సుధీజనులైరి శంకరా||
||౮౧||

ధీజవసత్వముల్ గలిగి దేహము దార్ఢ్యతనుండనవాడె సా|
ధీజనులైనవారి యుపదిష్టము బొందిదివాశివాయనే|
వ్యాజము సంగ్రహించి పరమాత్మ భజించి తదేకనిష్ఠ ని|
ర్వ్యాజవినోదుడైన భవవార్ధి తరించు నరుండు శంకరా||
||౮౨||

కంటికి కూర్కు లేదు కరకంఠుడ రాత్రి మేలుకొంటి ము
క్కంటికిఁ దేతరంబెఱుఁగఁ గాముని బాధకు వేడుకొంటి నే
వంటియు దీర్ఘకుంభ రతివంచను బెంచును బ్రాణనాథ్య నా
వంటిదురాత్మునేల గనవాష్టఫలంబగు నీకు శంకరా॥

॥౯౩॥

బంటును బంతమాడెద నపారముగా జగమంతటుంచి నా
కంటికి ముందు లేవ కరకంఠుడు దిక్కని నమ్ముకుంటె మున్
గింటను కల్పవృక్షము నభీష్టదుఁడంటని కాటకోటడుఁ
పెంటిక పూజజేశి శివుపేర్మివహించుడె తొల్లి శంకరా॥

॥౯౪॥

ప్రాపని నమ్మి వేడెదను పార్వతినాథ దయార్ద్రదృష్టి నా
పాపము సంహరించి కడుపారఁగ నీపదకంజతోయముఁ
ద్రాపుము మాపు రేపనక దండము బెట్టెద చేతులొగ్గెదన్
జూపుము నీముఖంబు మనసోత్సవమై తరియింప శంకరా॥

॥౯౫॥

క్ష్వేళము మ్రింగి కంఠమున జేర్చి హరించియు సృక్కుమాయగా
వేళకు మూర్ఛనొందఁ ద్రిదివేశులు జాగరణంబు జేశి బం
వ్యాళవిభూష మృత్యుంజయాయని నిఁ బదమూడుఝాములున్
ప్రాలిన భక్తిఁ గొల్వ శివరాత్రి మహాత్మ్యవమయ్యె శంకరా॥

॥౯౬॥

విషధరహార ఘోరవిషవేదనమాన్ప పరోపకారణా
విషధర చంద్రమౌళియని విష్ణుమహేంద్రులు ప్రస్తుతింపగా
విషయములం జయించు సువివేకునిభంగిగ వారిఁ బ్రోచియున్
విషము భుజించి నిల్పితివి వేడుక కంఠమునందు శంకరా॥

॥౯౭॥

కర్మము జన్మమున్ క్షుభిత కాలములన్ గడతేరగ్గ స।
ద్ధర్మము సర్వలోకశుభదాయకమై విలసిల్లుగాన నే।
సర్మిలి శంకరాయనుచు నామజపంబఘనాశనంబు నా।
పార్మతి లింగపూజ విసయంబున జేశదభక్తి శంకరా॥
॥౯౮॥

శంకర నీమహామహిమ సంస్తుతి జేయగ నోరయొక్కటే।
కింకరవృత్తి సత్క్రియలకించస శేయగ కాయమొక్కటే।
గొంకక మానసాబ్జమున గూర్చి భజింప తదేకభావమే।
పాంకృతిగాదు నిన్నుపరమాత్మునిగా దలపోతు శంకరా॥
॥౯౯॥

భర్గదయాంబుధీ యనుచు ప్రార్థ జేశసమాత్రమందు సం।
నార్శ్గము జెందె ముక్తికనుమాసముదీర మసంబునిల్చె సం।
సర్గముదూలె దండధరుసంమెటుగూలె భవాంధకారముల్।
నిర్గమమయ్యె శంకర పునీతుడనైతి భయంబె శంకరా॥
॥౧౦౦॥

తోయధి నీరు కాల్వమున దోయుటచేకొని ండువేడ్క నా।
తోయ[illegible]న బోయుగతిదోపగ నే రచియించు కబ్బమీ।
తోయముగాగ్రహించి పరితోషముజెందగ శంకరుండు నీ।
తోయమువారుతప్పులుచితోక్తుల దిద్దుడి ధాత్రి శంకరా॥౧౦౧
శంకర శంకరాయనిన సంకటముల్ నెడబాయుభక్తి నీ।
శంకరపద్యముల్ వినిన చాల పఠించిన భోగమోక్షముల్।
శంకరుడిచ్చు సజ్జనులు సంశయమందక చిత్తగించి నీ।
శంకరసంనిధానము ప్రసంగము లీశతకంబు శంకరా॥౧౦౨॥

Chendramowleswara Press :—Kurnool.

13443